Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

సోమవారం 05-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 211 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



2 లో

## హరీశ్ రావు వ్యాఖ్యలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి కౌంటర్




2 లో

## తిరుపతిలో హల్‌చల్ చేసిన మందుబాబుకు రిమాండ్.. సిబ్బందిపై టీటీడీ చర్యలు



2 లో

## స్విమ్మింగ్ పూల్‌లో పడి మూడేళ్ల బాలుడు మృతి



2 లో

## తిరుచానూరులో ఏడేళ్ల గిరిజన చిన్నారిపై లైంగిక దాడి



2 లో

## వివాదంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్.. ఎస్పీని కలుస్తానంటూ షాకింగ్ కామెంట్స్




2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి సిట్ నోటీసులు



2 లో

## తెలంగాణ ప్రాజెక్టులపై ఉత్తమ్ కట్టుకథలు.. రేవంత్ పిట్టకథలు: హరీష్ రావు



2 లో

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్ లో నదీ జలాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నదీజలాలు కాంగ్రెస్ ద్రోహాలు పేరుతో ఇచ్చిన ఈ పీపీటీ లో పదేళ్ల బీఆర్ఎస్ పాలన సాగునీటి స్వర్ణయుగంగా సాగగా.. రెండేళ్ల కాంగ్రెస్ పాలన అందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టుకు లోపాయికారికంగా ఒప్పందం చేసుకున్నారని దుయ్యబట్టారు. మొదటి నుంచి తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్సేనని యద్దేవా చేశారు. నీటి పంపకాల్లో ఉత్తమ్ కట్టుకథలు చెప్తే.. రేవంత్ పిట్టకథలు చెప్పారన్నారు. తాము కేవలం రాజకీయాల కోసం ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం లేదన్నది అందరూ గ్రహించాలని హరీష్ రావు కోరారు. కాంగ్రెస్ కంటే తాము ఏడు రెట్లు అధిక ఆయకట్టును రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు.

కాళేశ్వరంపై కక్ష కట్టిండ్రు.. పాలమూరుపై పగబట్టిండ్రు

తెలంగాణకు సాగునీటిని అందించేందుకు అపర భగీరథుడిలా కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులను.. నేడు కుట్రపూరితంగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై కక్ష కట్టిండ్రు.. పాలమూరుపై పగబట్టిండ్రు అని విమర్శలు గుప్పించారు.

## ప్రియాంక గాంధీకి బాధ్యతల వెనుక బిగ్ స్కెచ్!



2 లో

భారత రాజకీయాల్లో ప్రియాంక గాంధీ పరిచయం అక్కర్లేని పేరు. నెహ్రూ ముని మనవరాలు, ఇందిరాగాంధీ మనవరాలు, రాజీవ్ గాంధీ కుమార్తె, రాహుల్ చెల్లెలుగా ఆమెకు ఎన్నో రకాల గుర్తింపులు ఉన్నా ఇటీవల ఆమె అవలంభిస్తున్న రాజకీయ వైఖరి ఇటు కాంగ్రెస్ పార్టీతో పాటు అటు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాశంగా నిలుస్తున్నది. గత నెలలో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అధికారపక్షం విమర్శలను తనదైన శైలిలో తిప్పికొట్టిన తీరుతో ప్రియాంక గాంధీ పేరు పొలిటికల్ కారిడార్ లో మరోసారి మార్మోగింది. లోక్ సభలోకి అడుగుపెట్టింది మొదటి దఫానే అయినా మోడీ, అమిత్ షా ద్వయంపై ప్రియాంక గాంధీ తిరగబడిన తీరు అందరిని ఆకట్టుకుంది. దీంతో ప్రియాంక గాంధీ పీఎం ఫేస్ అనే చర్చ కూడా సొంత పార్టీలో హాట్ డిస్కషన్ గా మారింది. ఇటువంటి తరుణంలో తాజాగా కాంగ్రెస్ పార్టీ ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు అప్పగించడం నేషనల్ పాలిటిక్స్ లో ఆసక్తికర పరిణామంగా మారింది.

అస్సాం బాధ్యతల వెనుక కీలక వ్యూహం:

ఈ ఏడాది అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ. తమిళనాడు పుద్దుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీంతో ఇక్కడ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ఈ రాష్ట్రాలకు తాజాగా స్క్రీనింగ్ కమిటీలను ఏఐసీసీ ప్రకటించింది. అయితే అస్సాం స్టేట్ స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ బాధ్యతలను కాంగ్రెస్ అధిష్టానం ప్రియాంక గాంధీకి అప్పగించింది. ఈ మేరకు నిన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు సైతం జారీ చేశారు.

## నెక్ట్స్ మీ సంగతి చూస్తా.. ప్రపంచ దేశాలను ఆదోళన పెట్టిస్తున్న ట్రంప్ తాజా హెచ్చరికలు



2 లో

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ చర్యలు ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక సమీకరణాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న దౌత్య నీతి, విదేశాంగ విధానం టెన్షన్ పెట్టిస్తున్నాయి. తాను అనుకున్నది సాధించుకునేందుకు ప్రపంచ పెద్దన్న అనుసరిస్తున్న తీరు అందరిని ఆశ్చర్యంలోకి నెట్టుతున్నాయి. ఈ క్రమంలో వెనిజులాపై సైనిక చర్యల తప్పదని గత కొంతకాలంగా చెబుతూ వస్తున్న ట్రంప్ చివరకు అన్నంత పనిచేశారు. ఆపరేషన్ అబ్సల్యూట్ రిసాల్వ్ పేరుతో అమెరికా సైన్యం చేపట్టిన సైనిక ఆపరేషన్‌లో వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో , ఆయన భార్య సిలోయో ఫ్లోరెస్ ను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ప్రపంచ రాజకీయాల్లో వెనిజులా అధ్యక్షుడి నిర్భందం తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ తన నెక్ట్స్ టార్గెట్ ను సైతం ఫిక్స్ చేసుకోవడం హాట్ టాపిక్ గా మారింది.

మీ పని కూడా చూస్తాం:

వెనిజులా అధ్యక్షుడు మదురో దంపతులను నిర్భందించి న్యూయార్క్ జైలుకు తరలించిన మరుసటి రోజు ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ప్రపంచ దేశాలను షాక్ కు గురి చేస్తున్నాయి. మదురో అరెస్టు విషయాన్ని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఖండిస్తూ వాషింగ్టన్ చర్యను లాటిన్ అమెరికా సార్వభౌమాధికారంపై దాడిగా అభివర్ణించాడు. ఈ మాటలు ట్రంప్‌కు కోపం తెప్పించినట్లున్నాయి. దీంతో పెట్రో వ్యాఖ్యలపై స్పందించిన ట్రంప్.. కొలంబియా అధ్యక్షుడిని ఉద్దేశించి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అతను (పెట్రో) కొకైన్ తయారు చేస్తున్నాడు. వాటిని అమెరికాకు పంపిస్తున్నాడు. ఇక మీ ప్రవర్తనను జాగ్రత్తగా చూసుకోండి అని ఆయనకు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.


## సంక్రాంతికి ఊరెళ్లే వారికి అలర్ట్.. హైదరాబాద్ పోలీసుల కీలక సూచనలు




2 లో

సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ లో ఉన్న సెటిలర్లు, ఏపీకి చెందిన వారితో పాటు తెలంగాణలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన ప్రజలకు తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. తాజాగా ఇలా వెళ్లే కుటుంబాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తగా తమ పరిధిలోని సమీప పోలీస్ స్టేషన్, బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఇలా సమాచారం ఇవ్వడం వల్ల పోలీసులు తమ రెగ్యులర్ పెట్రోలింగ్‌లో ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు.

# కాలుష్యంలో ఢిల్లీకి చేరువలో హైదరాబాద్




- కొత్త ఏడాదిలోనే ఏక్యూఐ షాక్
- నగరాన్ని కమ్ముకున్న వాయు విషం
- వాహనాలే ప్రధాన కాలుష్య కారకాలు
- కేపీహెచ్‌బీలో 300 దాటిన ఏక్యూఐ
- 300 ఏక్యూఐ అంటే రోజుకు 30 సిగరెట్లు!
- ఆరోగ్యంపై పెను ముప్పు
- ప్రభుత్వ లెక్కలు-యాప్‌ల మధ్య పొంతన లేదు
- కాలుష్య కొలతలపై శాస్త్రవేత్తల అనుమానాలు
- పాత పరికరాలతో నిజాలు దాచిపెడుతున్నారా?
- పారదర్శకత లేకపోతే నగర జీవితం దుర్భరం
- ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ అవసరం

ఇప్పటి వరకు ట్రాఫిక్ కష్టాలతో సతమతమైన హైదరాబాద్ నగరవాసులకు ఇప్పుడు ఃవాయు గండంః పొంచి ఉంది. దేశ రాజధాని ఢిల్లీ తరహాలో హైదరాబాద్‌లో కూడా గాలి నాణ్యత దారుణంగా పడిపోతోంది. ముఖ్యంగా కొత్త ఏడాది తొలిరోజున నగరంలోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచీ ఏకంగా 300 మార్కును తాకడం పర్యావరణవేత్తలను, ప్రజలను ఉలిక్కిపడేలా చేస్తోంది.గాలి నాణ్యత ప్రధానంగా మూడు రకాలుగా తగ్గుతుంది. గాలిలో తేమ, బ్యాక్టీరియా, చెత్త నుంచి వచ్చే దుర్వాసనలను బయో రియాక్టివ్‌లు అంటారు. సూక్ష్మ ధూళి కణాలను ఫిజికల్ రియాక్టివ్‌లు, కార్బన్ డైయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్, బెంజిన్ వంటి ప్రమాదకర వాయువులను కెమికల్ రియాక్టివ్‌లు అంటారు. వీటి ద్వారా నగరంలో గాలి నాణ్యత క్షిణిస్తుంది.

మిగతా 2 లో

## హరీష్ రావు ఒక గుంట నక్క.. బీఆర్ఎస్‌ను ఎవరూ కాపాడలేరు: కల్వకుంట్ల కవిత



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బీఆర్ఎస్ బహిష్కరించడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆమె, హరీష్ రావును గుంటనక్క అని విమర్శలు గుప్పించారు. కీలకమైన మూసీ ప్రక్షళన, నదీ జలాల అంశంపై సభలో చర్చ జరుగుతుంటే, ప్రతిపక్షం అక్కడ ఉండకుండా పారిపోవడం ప్రజలను వంచించడమేనని ఆమె మండిపడ్డారు.

## అన్వేష్‌కు బిగుసుకుంటున్న ఉచ్చు.. ఆ దేశంలోనూ ఫిర్యాదు



2 లో

ప్రముఖ యూట్యూబర్ నా అన్వేషణపై ఇండియాలో ఇప్పటికే మూడు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఆస్ట్రేలియాలోనూ అతడిపై ఫిర్యాదు చేశారు. భారతీయ సాంప్రదాయాలను, హిందూ దేవతలను కించపరిచేలా అన్వేష్ వ్యాఖ్యానించడంపై ఆస్ట్రేలియాలోని ఎన్నారైలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేవారు. ఇకపై ఆస్ట్రేలియా రాకుండా అతడి వీసా రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులను కోరారు. ఇదిలా ఉంటే నా అన్వేషణ యూట్యూబర్ కు ఎంతో మంది అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే.

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

సోమవారం 05-01-2026

# నెక్ట్స్ మీ సంగతి చూస్తా.. ప్రపంచ దేశాలను ఆదోళన పెట్టిస్తున్న ట్రంప్ తాజా హెచ్చరికలు

కొలంబియాలోని డ్రగ్ తయారీ కేంద్రాలపై కూడా దాడులు చేసే అవకాశాన్ని తాను కొట్టిపారేయలేనని ట్రంప్ ఇప్పటికే సూచించిన నేపథ్యంలో ఇప్పుడు కొలంబియా అధ్యక్షుడిని టార్గెట్ చేయడం ప్రపంచ రాజకీయ వర్గాల్లో చర్చనీయాశంగా మారింది. కొలంబియాతో ఆగకుండా మెక్సికో, క్యూబాల పట్ల కూడా తన ఆలోచనలను ట్రంప్ బయటపెట్టారు. మెక్సికో అధ్యక్షరాలు క్లాడియా షీన్‌బామ్ మంచి మహిళే, కానీ దేశాన్ని ఆమె కాకుండా డ్రగ్ కార్టెల్స్ నడుపుతున్నాయి. కార్టెల్స్‌ను ఏరివేయడానికి మేము సహాయం చేస్తామన్నా ఆమె వద్దంటున్నారుని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వెనిజులా తర్వాత తర్వాతి లక్ష్యం క్యూబా కావొచ్చని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సూచించారు. క్యూబా విషయంలో ట్రంప్ సర్కార్ లోని మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు యూఎస్ నెక్ట్స్ టార్గెట్ గా కొలంబియా, మెక్సికో, క్యూబా ఉన్నాయనే చర్చ జరుగుతోంది.

తెరపైకి జెలెన్ స్కీ, పుతిన్ వ్యవహారం:

వెనిజులా అధ్యక్షుడు మదురో నిర్బంధం నేపథ్యంలో సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా కొనసాగుతున్న రష్యా, ఉక్రెయిన్ వార్ పై చర్చ జరుగుతోంది. వెనిజులాపై మెరుపుదాడి చేసి ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సమర్థించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ అరెస్టుపై జెలెన్‌స్కీ స్పందిస్తూ నియంతలను ఈ రకంగా ఎదుర్కోవడం సాధ్యమైతే తర్వాత ఏం చేయాలో అమెరికాకు తెలుసు అని వ్యాఖ్యానించారు. దీంతో ట్రంప్ నెక్ట్స్ టార్గెట్ లో పుతిన్ కూడా ఉన్నారా అనే చర్చ ప్రపంచ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. అయితే వెనిజులాపై అమెరికా సైనిక చర్య పట్ల అమెరికా కాంగ్రెస్ సభ్యుడు, భారత సంతతికి చెందిన రోఖన్నా తీవ్రంగా ఖండించారు. ట్రంప్ తాజా చర్యలు ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరమైన ధోరణులకు దారితీస్తాయని హెచ్చరించారు. వెనిజులా విషయాన్ని ఆయన యుద్ధ చర్యగా అభివర్ణించారు. అలాగే తైవాన్ అధ్యక్షుడు లై చింగ్ తెను చైనా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్?స్కీని రష్యా నిర్బంధిస్తే ఏం చేస్తారని రోఖన్నా నిలదీశారు. మొత్తంగా లాటిన్ అమెరికా దేశాలపై పూర్తి ఆధిపత్యాన్ని చలాయిస్తున్న అగ్రరాజ్యం అమెరికాకు ఏళ్ల తరబడి కొరకరాని కొయ్యలుగా మారిన వాటిల్లో వెనిజులా ఒకటి అయితే మరొకటి క్యూబా. వీటిలో వెనిజులా ప్రభుత్వాన్ని డిస్టర్బ్ చేసిన యూఎస్ నెక్ట్స్ క్యూబా, మెక్సికోను సైతం టార్గెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ట్రంప్ తీసుకోబోయే నిర్ణయాలు ఎలా ఉండబోతున్నాయి? ఆయన మొండి వైఖరితో ప్రపంచ రాజకీయ ముఖచిత్రం ఎలా మారబోతోంది అనేది సర్వత్రా టెన్షన్ పెట్టిస్తోంది.

# సంక్రాంతికి ఊరెళ్లే వారికి అలర్ట్.. హైదరాబాద్ పోలీసుల కీలక సూచనలు

సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ లో ఉన్న సెటిలర్లు, ఏపీకి చెందిన వారితో పాటు తెలంగాణలోని వివిధ గ్రామాలు, పట్టణాలకు చెందిన ప్రజలకు తమ స్వగ్రామాలకు వెళ్తుంటారు. తాజాగా ఇలా వెళ్లే కుటుంబాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, నగర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తగా తమ పరిధిలోని సమీప పోలీస్ స్టేషన్, బీట్ ఆఫీసర్‌కు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఇలా సమాచారం ఇవ్వడం వల్ల పోలీసులు తమ రెగ్యులర్ పెట్రోలింగ్‌లో ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ తెలిపారు. అలాగే నేరాల నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

అదే సమయంలో, ప్రయాణాలు చేసేటప్పుడు ఇళ్లలో నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఉంచవద్దని పోలీసులు గట్టిగా సూచించారు. వాటిని బ్యాంకు లాకర్లు, ఇతర సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని కోరారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు దొంగతనాల నివారణకు తోడ్పడతాయని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని కమిషనర్ తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే తక్షణమే డైల్ 100కు కాల్ చేయాలని, ప్రజల ఆస్తిపాస్తుల రక్షణకు హైదరాబాద్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సీపీ సజ్జనార్ తన ఎక్స్ పోస్టులో పునరుద్ఘాటించారు.

# స్విమ్మింగ్ ఫూల్‌లో పడి మూడేళ్ల బాలుడు మృతి

మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లి పరిధిలోని హైదర్ అబశ్రీశ్రీనగర్ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్విమ్మింగ్ ఫూల్‌లో పడి మూడేళ్ల బాలుడు అర్జున్ మృతిచెందారు. హైదర్‌నగర్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో ఆదివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చారు. బాలుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అర్జున్ మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తిరుచానూరులో ఏడేళ్ల గిరిజన చిన్నారిపై లైంగిక దాడి

తిరుపతి జిల్లా తిరుచానూరులో చిన్నారిపై లైంగిక దాడి తీవ్ర కలకలం రేపింది. ఏడేళ్ల గిరిజన బాలికపై ఓ వ్యక్తి చాక్లెట్ ఆశ చూపి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహాన్ని గురి చేసింది. అయితే, నగరి మండలానికి చెందిన నాగరాజు (30)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ వేడుకల తర్వాత రోజు బాలిక బయట ఆడుకుంటుండగా, నిందితుడు ఆమెను మాటల్లో పెట్టి చాక్లెట్ ఇస్తానని నమ్మించి పక్కకు తీసుకెళ్లి.. లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అయితే, ఈ ఘటనను గమనించిన స్థానికులు, బాధితురాలి కుటుంబ సభ్యులతో కలిసి వెంటనే నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం తిరుచానూరు పోలీసులకు అప్పగించారు. బాలికను వైద్య పరీక్షల కోసం రుయా ఆసుపత్రికి తరలించారు. దీంతో నిందితుడిపై పోలీసులు పోక్సో కేసుతో పాటు భారతీయ శిక్షస్మృతి కింద సంబంధిత సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు. చిన్నారిపై లైంగిక దాడి అత్యంత హేయమైన చర్య.. నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో చిన్నారుల భద్రతపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# హరీష్ రావు ఒక గుంట నక్క.. బీఆర్ఎస్‌ను ఎవరూ కాపాడలేరు: కల్వకుంట్ల కవిత

తెలంగాణ జాగృతి అధ్యక్షరాలు కవిత మాజీ మంత్రి హరీష్ రావుపై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలను బీఆర్ఎస్ బహిష్కరించడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆమె, హరీష్ రావును గుంటనక్క అని విమర్శలు గుప్పించారు. కీలకమైన మూసీ ప్రక్షళన, నదీ జలాల అంశంపై సభలో చర్చ జరుగుతుంటే, ప్రతిపక్షం అక్కడ ఉండకుండా పారిపోవడం ప్రజలను వంచించడమేనని ఆమె మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావును వ్యక్తిగతంగా ఒక్క మాట అన్నంత మాత్రాన సభను బహిష్కరిస్తారా? అని కవిత ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ని రేవంత్ రెడ్డి ఎన్ని తిట్లు తిట్టలేదు? అప్పుడు ఎందుకు బాయ్‌కాట్ చేయలేదు? ఇప్పుడు హరీష్ రావుకు ఒక పదవి (డిప్యూటీ ఫ్లోర్ లీడర్) రాగానే ఇలా ప్రవర్తిస్తారా? అని ఆమె నిలదీశారు.

ప్రతిపక్షం అంటే కేవలం ఒక పార్టీ కాదని, అది ప్రజల గొంతుకని, ఆ గొంతుకను సభలో వినిపించకుండా బయట నిరసనలు తెలపడం వల్ల ప్రయోజనం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఆందోళన పార్టీలో హరీష్ రావు ఒక ప్రత్యేక బృందాన్ని తయారు చేస్తున్నారని, ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప పార్టీ ప్రయోజనాలు పట్టవని కవిత ఆరోపించారు. ‹హరీష్ రావుకు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి ఇచ్చినప్పుడే చెప్పాను.. ఇకపై బీఆర్ఎస్ పార్టీని ఎవరూ కాపాడలేరని. కేసీఆర్ గారు సభకు వచ్చి సమాధానం చెప్పకపోతే పార్టీ మనుగడ కష్టమవుతుంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ రావు నిర్ణయాల వల్ల ప్రాజెక్టులకు నష్టం జరిగిందని, తన తండ్రిని బలిపశువును చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించడం పార్టీలోని అంతర్గత విభేదాలను మరోసారి బయటపెట్టింది.

# ప్రియాంక గాంధీకి బాధ్యతల వెనుక బిగ్ స్కెచ్!

మొదటి పేజీ తరువాయి

అయితే ప్రియాంక గాంధీకి అస్సాం బాధ్యతలు అప్పగించడం వెనుక బిగ్ ప్లాన్ ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అస్సాంలో మొత్తం 126 స్థానాలు ఉండగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే 75 సీట్లు గెలుచుకోగా కాంగ్రెస్ నేతృత్వంలోని మహాజోత్ కూటమి 50 సీట్లు గెలుచుకుంది. ఓట్ల శాతం పరంగా చూస్తే ఎన్డీయే 43.9 శాతం, మహాజోత్‌కు 42.3 శాతం వచ్చాయి. ఇరు కూటముల మధ్య ఓట్ల తేడా కేవలం 1.6 శాతం మాత్రమే. దీంతో అస్సాంలో ప్రాంతీయ పార్టీలతో కలిపి బలమైన ప్రతిపక్ష కూటమి ఏర్పాటు చేయగలిగితే హిమంత బిశ్వా ప్రభుత్వానికి అడ్డుకోవచ్చనేది కాంగ్రెస్ వ్యూహంగా తెలుస్తోంది. ఇందుకోసం పార్టీల మధ్య పొత్తులు, అభ్యర్థుల ఎంపిక అత్యంత కీలకం అని హస్తం పార్టీ భావిస్తోంది. అందువల్ల ఇక్కడ స్క్రీనింగ్ కమిటీ బాధ్యతలు ప్రియాంక గాంధీకి అప్పగించినట్లు టాక్ వినిపిస్తోంది.

ప్రియాంక ఫ్యూచర్ కు టర్నింగ్ పాయింట్!:

అస్సాం స్క్రీనింగ్ కమిటీలో ప్రియాంక గాంధీతో పాటు ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్‌తో పాటు మరో ఇద్దరు సభ్యులు ఉన్నారు. మసూద్ ఇటీవల మాట్లాడుతూ భవిష్యత్ లో ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి పదవికి పోటీపడితే అందుకు తాను మద్దతు ఇస్తున్నానని ప్రకటించారు. ప్రియాంక గాంధీకి ఇందిరా గాంధీ లాంటి తెగువ ఉందని ఒకవేళ ప్రియాంకను ప్రధానమంత్రిని చేస్తే ఇందిరా గాంధీలాగే బంగ్లాదేశ్?కు గట్టి బదులు ఇస్తారని మసూద్ వ్యాఖ్యానించారు. అదే మసూద్ ను ఇప్పుడు ప్రియాంక టీమ్?లో ఉంచడం కాంగ్రెస్ పార్టీలో ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతలు ప్రియాంక గాంధీకి అప్పగించాలనే అభిప్రాయాలు సైతం పార్టీలో వినిపిస్తున్నాయి. ఇటువంటి తరుణంలో ఏ ఎన్నికలోనైనా పార్టీ గెలుపు ఓటములను ప్రభావితం చేసే అభ్యర్థుల ఎంపిక విషయంలో తనకు లభించిన అవకాశాన్ని ప్రియాంక గాంధీ ఎలా వినియోగించుకోబోతున్నారు? ఆమె ఈ ఎన్నికల్లో అప్పర్ హ్యాండ్ సాధిస్తారా? తద్వారా పార్టీలోనూ మరింత కీలకంగా మారబోతున్నారా అనేది సస్పెన్స్ గా మారింది.

# వివాదంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్.. ఎస్పీని కలుస్తానంటూ షాకింగ్ కామెంట్స్

ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వివాదంలో చిక్కుకున్నారు. వెంగమాంబ అనే మహిళ చేసిన ఆరోపణలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. రాజకీయాల్లోకి రమ్మని, వెంట తిప్పుకుని, జీతం లేకుండా పనిచేయించుకుని.. ఉమెన్ అడ్వైజర్ గా పదవి ఇప్పిస్తానని చెప్పి తనను మోసం చేశారంటూ సదరు మహిళ ఆరోపణలు చేసింది. దీనిపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టి సారించాలని కోరింది.

తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పందించారు. వెంగమాంబ అనే మహిళ తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తమని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు ఇది వైసీపీ పన్నిన కుట్ర అని ఆరోపించారు. వెంగమాంబతో కొందరు ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. 2029లో ఆమెకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని తాను చెప్పలేదన్నారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపించాలని కోరుతానన్నారు. పోలీసుల విచారణలో అసలు నిజాలేంటో బయటికొస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

త్వరలోనే మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఏపీ లో రిజిస్ట్రేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ట్రూఅప్ చార్జీల ను పూర్తిగా రద్దు చేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూప్‌అప్ చార్జీలను వసూలు చేసిందన్నారు. ఇక నుంచి ట్రూఅప్ చార్జీల భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.4497 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. తిరుపతి రీజియన్ పరిధిలో 1551.69 కోట్ల మేర ప్రజలకు లబ్ధి చేకూరుతోంది. విద్యుత్‌చార్జీలను కూడా తగ్గించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం అన్నారెడ్డిపాలెం, చేజర్ల మండలం పెరుమళ్లపాడుకు నూతన సబ్ స్టేషన్లు మంజూరయ్యాయని మంత్రి ఆనం తెలిపారు. పెరుమాళ్లపాడులోని పురాతన శివాలయం పునర్నిర్మాణానికి రూ. 1.50 కోట్లు నిధులు మంజూరు చేశామని, మంచి శుభ ముహూర్తం చూసి పనులు ప్రారంభిస్తాని చెప్పారు. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రామరాజ్య స్థాపనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి ఆనం తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి సిట్ నోటీసులు

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావుకు సిట్ నోటీసులు జారీ చేసింది. ఆదివారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. నవీన్ రావు ఒక ప్రైవేట్ న్యూస్ ఛానల్ ఎండీ, కొందరు బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రైవేట్ వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఎవరితో, ఏ డివైజ్ తో ఫోన్ ట్యాపింగ్ చేయించారన్న విషయాలపై నవీన్ రావును సిట్ విచారించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు జారీ చేసింది. నవీన్ రావు విచారణ తర్వాత.. బీఆర్ఎస్ కీలక నేతలను కూడా సిట్ విచారించే అవకాశం ఉంది. బీఆర్ఎస్ ముఖ్యనేతలతో పాటు, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ సీఎం కేసీఆర్ కు సైతం సిట్ నోటీసులు ఇచ్చే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.

# తెలంగాణ ప్రాజెక్టులపై ఉత్తమ్ కట్టుకథలు.. రేవంత్ పిట్టకథలు: హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

ఫజల్ అలీ కమిషన్ వద్దన్నా.. ఆంధ్రాలో కలిపి తెలంగాణకు ద్రోహం చేశారని వాపోయారు. పాలమూరుకు మరణశాసనం రాసింది, విభజన సమయంలో నీటి వాటాల్లో అన్యాయం చేసింది కాంగ్రెస్సేనని ఆరోపించారు. నాటి జలద్రోహాల కొనసాగింపుగానే నేటి రేవంత్ సర్కార్ విధానాలు, వ్యవహారాలు ఉన్నాయన్నారు. తెలంగాణ సాధించిన నీటి హక్కుల్ని తాకట్టు పెట్టి.. రాష్ట్ర భవిష్యత్తును మంటగలుపుతున్నారని మండిపడ్డారు. బీజేపీ పెద్దల మెప్పుకోసం, పక్క రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను చేజేతులా నాశనం చేస్తున్నారన్నారు. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుని.. కేసీఆర్, రిటైర్డ్ సీడబ్ల్యూసీ విద్యాసాగర్ కలిసి శ్రీశైలం సోర్సుగా కట్టాలని భావించారని తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి 50 టీఎంసీల నీరు వస్తుందని ఆశించగా.. రెండేళ్లగా ఆ ఆశలను కూడా రేవంత్ కాలరాశారని విమర్శించారు.

మోకాలు – బోడిగుండుకు ముడిపెట్టేలా సీఎం వ్యాఖ్యలు

రూ.200 కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద 5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని, కానీ రెండేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాళేశ్వరం కక్షగట్టారని హరీష్ రావు దుయ్యబట్టారు. ఇక ఫస్ట్ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్లోనే తాము కొత్త ట్రిబ్యునల్ పై ప్రశ్నించామన్నారు. పాలమూరు, డిండిలను కొనసాగిస్తామని కేసీఆర్ ఆనాడే చెప్పారని, టెలిమెట్రీలను పెట్టాలని కూడా 2016లోనే పెట్టాలని చెప్పారన్నారు. కానీ రేవంత్ అవన్నీ దాచి సగం పేరాగ్రాఫ్ లే చదివారని పేర్కొన్నారు. సీఎం మాటలు మోకాలు – బోడిగుండుకు ముడిపెట్టేలా ఉన్నాయని.. అసెంబ్లీ సాక్షిగా ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని హరీష్ రావు ఆరోపించారు. కేంద్రమంత్రి, జగన్ సమక్షంలోనే పోతిరెడ్డిపాడును కేసీఆర్ వ్యతిరేకించారు. పోతిరెడ్డిపాడును ఆపకపోతే అలంపూర్ వద్ద ప్రాజెక్టు నిర్మిస్తానని కేసీఆర్ హెచ్చరించారు. ప్రాజెక్టులు అప్పగించబోమని కేసీఆర్ చెప్పిన విషయాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా చదవలేదన్నారు. నీళ్ల పంపిణీకి కేసీఆర్ ఒప్పుకున్నట్లు అబద్ధాలు చెప్తున్నారని విమర్శించారు.

# హరీశ్ రావు వ్యాఖ్యలకు ఎమ్మెల్యే సోమిరెడ్డి కౌంటర్

బిఆర్ఎస్ కీలక నేత.. తెలంగాణ మాజీ నీటీ పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలపై సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు హరీశ్ రావుకు కౌంటర్ ఇస్తూ.. ఆయన చేసిన ఆరోపణలను తప్పుబట్టారు. ఏపీ వాళ్లు నీరు దోచుకుంటున్నారని ఆయన చేసిన ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. నదీ జలాలను ఆంధ్రావాళ్లు దోచుకుంటున్నారని బిఆర్ఎస్ పదే పదే బుకాయించిందన్నారు. బిఆర్ఎస్ ఆరోపణలకు ప్రజల నుంచి ఎన్నికల్లో తగిన సమాధానం లభించిందన్నారు. అబద్ధపు ఆరోపణలతో బురదజల్లితే ఓట్లు రావని ఓటమిని అందించి సమాధానం చెప్పారన్నారు. ఏడాదికి రెండు, మూడు వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని రాయలసీమ వంటి ప్రాంతాలకు నీటిని అందించేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోందన్నారు. అంతేగానీ నీటిని దోచుకోవడం వంటివి పనులు చేయడం లేదన్నారు.

ఏపీలో వైసీపీ, తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్వయంగా మాజీ సీఎం కేసీఆర్ నాటి వైసీపీ మంత్రి రోజా ఇంటికి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు సముద్రంలోకి వెళ్లే నీటిని వినియోగించుకోవాలని సూచించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. ఆ మాటతోనే మాజీ సీఎం వైయస్ జగన్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభించారన్నారు. అయితే సరైన అనుమతులు లేని కారణంగా కేంద్రప్రభుత్వం, నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ పనులను ప్రాజెక్టు పనులు నిలిపివేశాయని స్పష్టం చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర రాజకీయ నేతలు భిన్నమైన వ్యాఖ్యలు చేయడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

కేసీఆర్ అయినా.. రేవంత్ రెడ్డి అయినా టీడీపీ నుంచి బయటకు వెళ్లి ముఖ్యమంత్రులు అయిన వారేనని పేర్కొన్నారు. కాబట్టి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇరిగేషన్ మంత్రులు కూర్చొని నీటి పంపకాల విషయమై మాట్లాడుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా సమస్యను పరిష్కరించుకొని ఇరు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు.

# కాలుష్యంలో దిల్లీకి చేరువలో హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

నగరంలో 80 లక్షల వాహనాలు ఉండగా.. దాదాపు 50 లక్షల వాహనాలు ప్రతి నిత్యం రోడ్డెక్కుతున్నాయి. వీటితో పాటు భవన నిర్మాణాలు, పరిశ్రమల నుంచి వెలువడే పొగ గాలిని విషతుల్యం చేస్తున్నాయి. ముఖ్యంగా కేపీహెచ్‌బీ వంటి రద్దీ ప్రాంతాల్లో ఏక్యూఐ 302గా నమోదు కావడం గమనార్హం.

వాయు నాణ్యత సూచీ 100 దాటితేనే ఆరోగ్యానికి ముప్పు అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ అది 300కు చేరితే.. ఆ గాలిని పీల్చడం అంటే రోజుకు 30 నుంచి 35 సిగరెట్లు తాగినంత ప్రమాదమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. అయితే నగరంలో గాలి నాణ్యతను కొలిచే విషయంలో ప్రభుత్వ అధికారిక లెక్కలకు, థర్డ్ పార్టీ యాప్‌లకు మధ్య పొంతన లేకపోవడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లెక్కల ప్రకారం జనవరి 1న గరిష్ఠ ఏక్యూఐ 170గా నమోదైతే.. గూగుల్ యాప్, ఇతర థర్డ్ పార్టీ పరికరాలు మాత్రం అది 300 దాటినట్లు చూపిస్తున్నాయి.

డిసెంబరు నెలలో కూడా ఇదే వ్యత్యాసం కనిపించింది. పీసీబీ లెక్కల్లో 132గా ఉన్న సూచీ.. బయట యాప్‌లలో 270 వరకు దర్శనమిచ్చింది. ఈ వ్యత్యాసంపై శాస్త్రవేత్తలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. యూరోపియన్ ప్రమాణాల ప్రకారం పనిచేసే ఆధునిక పరికరాల ధర సుమారు రూ.30 లక్షల వరకు ఉంటుందని, ప్రస్తుత ప్రభుత్వ యంత్రాలు ఆ స్థాయిలో కచ్చితత్వాన్ని కలిగి లేవని విశ్రాంత ఆచార్యులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ గణాంకాల్లో పారదర్శకత పెరగకపోవటంతో పాటు, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టకపోతే హైదరాబాద్‌లో సాధారణ జీవనం దుర్భరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. నగరంలో బతకటం కూడా కష్టమేనని అంటున్నారు.

# అన్వేష్‌కు బిగుసుకుంటున్న ఉచ్చు.. ఆ దేశంలోనూ ఫిర్యాదు


ప్రముఖ యూట్యూబర్ నా అన్వేషణపై ఇండియాలో ఇప్పటికే మూడు కేసులు నమోదైన సంగతి తెలిసిందే. కాగా తాజాగా ఆస్ట్రేలియాలోనూ అతడిపై ఫిర్యాదు చేశారు. భారతీయ సాంప్రదాయాలను, హిందూ దేవతలను కించపరిచేలా అన్వేష్ వ్యాఖ్యానించడంపై ఆస్ట్రేలియాలోని ఎన్నారైలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేవారు. ఇకపై ఆస్ట్రేలియా రాకుండా అతడి వీసా రద్దు చేయాలని ఇమిగ్రేషన్ అధికారులను కోరారు. ఇదిలా ఉంటే నా అన్వేషణ యూట్యూబర్ కు ఎంతో మంది అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే. తెలుగులో అన్వేష్ వీడియోలకు మిలియన్స్ కొద్ది వ్యూవ్స్ వస్తుంటాయి.ప్రస్తుతం తెలుగు టాప్ యూట్యూబర్ గా అన్వేష్ ఉన్నాడు. అయితే ఇటీవల హిందూ దేవుళ్లపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో అన్వేష్ ఫాలోవర్ల సంఖ్య భారీగా తగ్గిపోయింది. నెటిజన్లు అతడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే అన్వేష్ మాత్రం తాను ఏ తప్పు చేయలేదని దేవుళ్లపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పానని అంటున్నారు. కానీ స్త్రీల దుస్తులపై శివాజీ, గరికపాటి చేసిన వ్యాఖ్యలను ఇప్పటికీ ఖండిస్తూనే ఉన్నానని చెబుతున్నారు. అంతే కాకుండా ఇప్పటి నుండి బూతులు మాట్లాడను అని ట్రావెల్ వీడియోలు ఆపేసి ఈ ఏడాది మొత్తం సామాజిక మార్పు కోసమే వీడియోలు చేస్తానని చెబుతున్నాడు.

# తిరుపతిలో హల్‌చల్ చేసిన మందుబాబుకు రిమాండ్.. సిబ్బందిపై టీటీడీ చర్యలు

తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ గోపురం పైకి ఎక్కి హల్చల్ చేసిన మందుబాబుకు కోర్టు రిమాండ్ విధించింది. స్వామివారికి ఏకాంతసేవ ముగిసిన తర్వాత ఓ వ్యక్తి మద్యం మత్తులో ఆలయంలోకి ప్రవేశించాడు. విజిలెన్స్ సిబ్బంది అతన్ని గుర్తించేలోగానే మహాద్వారం లోపలున్న ఆలయ గోపురం ఎక్కి.. కలశాలను లాగేందుకు యత్నించారు. వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది గోపురం ఎక్కి అతడిని కిందికి దింపారు. తనకు మందు ఇస్తేనే కిందికి వస్తానని, లేదంటే రానని చెప్పడంతో వారు అవాక్కయ్యారు. ఈ ఘటనతో ఆలయంలో భద్రతా వైఫల్యం బయటపడింది.

నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించింది. గోవిందరాజస్వామి ఆలయంలో కలకలం సృష్టించిన వ్యక్తిని నిజామాబాద్ జిల్లాకు చెందిన తిరుపతిగా గుర్తించారు. కుటుంబంతో గొడవపడి వచ్చినట్లుగా పోలీసులు తెలిపారు. మరోవైపు ఆలయ భద్రత నిర్లక్ష్యంపై టీటీడీ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఆలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

# ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి ట్రయల్ రన్ సక్సెస్‌పై సీఎం చంద్రబాబు హర్షం




భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి ప్రయోగాత్మక విమానం విజయవంతంగా ల్యాండింగ్ కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ శుభ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం 'ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన సీఎం చంద్రబాబు, 2014–2019 మధ్య ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో చేపట్టిన భోగాపురం విమానాశ్రయ నిర్మాణం ఈ ఏడాది జూన్ నాటికి మిగిలిన నాలుగు శాతం పనులు కూడా పూర్తి చేసుకుని ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కేవలం 18 నెలల వ్యవధిలో విమానాశ్రయ పనులు వేగంగా పూర్తి కావడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వమే కారణమని పేర్కొంటూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి..

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఆ ప్రాంత కనెక్టివిటీ గణనీయంగా పెరుగుతుందని, అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని సీఎం అన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, జాతీయ రహదారులు, ఐటీ రంగం సహా వివిధ విభాగాల్లో అంతర్జాతీయ సంస్థల రాకతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని తెలిపారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ దిశగా ప్రజల ఆశీర్వాదం కొనసాగాలని కోరారు. ఈ శుభ సందర్భంగా మరోసారి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవి లేకున్నా ప్రజాసేవే లక్ష్యం బస్టాండ్ల అభివృద్ధికి ముందుకొచ్చిన ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్






ఇది కద నిజం: ప్రజల విజ్ఞప్తి మేరకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తన స్వంత ఖర్చులతో పలు కాలనీల బస్టాండ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. తన మాతృమూర్తి (అమ్మమ్మ) స్వర్గీయ బిళ్ళకంటి ఆండాలు గారి జ్ఞాపకార్థం, ప్రయాణికుల సౌకర్యార్థం 15 బస్సు టైమింగ్ బోర్డులు, 15 సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు మందమూళ్ళ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా రామ్ రెడ్డి నగర్, కామాక్షిపురం, సత్య నగర్, శ్రీనగర్ కాలనీ మరియు సాయి కృష్ణ నగర్ కాలనీల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ, పదవి ఉన్నా లేకపోయినా సామాన్య పౌరుడిగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. తన స్వంత డబ్బుతో ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలు ప్రయాణికులకు ఉపయోగపడటం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ కుటుంబ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దొంగ ఎన్కేపల్లి పేరు 'సంజీవ్ నగర్'గా మార్చి, సంజీవ స్వామి ఆలయ భూములు పరిరక్షించాలి

### ముకుంద నాగేశ్వర్, టీ-జేఏసీ చైర్మన్



ఇది కద నిజం,వికారాబాద్: దొంగ ఎన్కేపల్లి గ్రామం పేరును 'సంజీవ్ నగర్'గా మార్చాలని శాసనసభలో ప్రస్తావించిన పరిగి ఎమ్మెల్యే వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని టీ-జేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. అదే గ్రామంలోని సంజీవ స్వామి దేవాలయ అభివృద్ధితో పాటు సుమారు 100 ఎకరాల ఆలయ భూములను గుర్తించి దేవాదాయ శాఖకు అప్పగిస్తూ వాటిని సంపూర్ణంగా పరిరక్షించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు దొంగ ఎన్కేపల్లి గ్రామం పేరును అధికారికంగా 'సంజీవ్ నగర్'గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ వేదికగా ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే పరిగి మునిసిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని, ఆలయానికి చెందిన భూములను పరిరక్షించేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముకుంద నాగేశ్వర్ కోరారు. దేవాలయ భూములు అన్యాక్రాంతం కావడానికి కారణమైన వ్యక్తులు, సంబంధిత అధికారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖకు చెందిన భూములను ప్రజలు కొనుగోలు చేయడం లేదా ఆక్రమించడం చేయరాదని హెచ్చరించారు. ఉత్తర తెలంగాణలో ఒక ఆంజనేయ స్వామి దేవాలయానికి చెందిన భూముల్లో మూడు తరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారిని కూడా ఖాళీ చేయించి భూములను దేవాదాయ శాఖ తిరిగి స్వాధీనం చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. ప్రజలు భూముల కొనుగోలు, కబ్జాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేవాలయాల అభివృద్ధి, ఆలయ భూముల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రతి పౌరుడి కర్తవ్యమని ప్రజలు గుర్తించి ఆలయాలను కాపాడుకోవాలని ముకుంద నాగేశ్వర్ పిలుపునిచ్చారు.

## ఫార్మా డైరీని ఆవిష్కరించిన పద్మారావు గౌడ్



ఇది కద నిజం, సికింద్రాబాద్ : తెలంగాణా రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ విబ్సన్ ఫార్మా వార్షిక డైరీ ని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. సికింద్రాబాద్ లోని ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో విబ్సన్ ఫార్మా వార్షిక డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ రోగులకు మేలు చేకూర్చేలా ఆవిష్కరణలు, మందుల పంపిణీకి కృషి చేసే సంస్థలను ప్రోత్సహిస్తామని అన్నారు. విబ్సన్ ఫార్మా సంస్థ జంటనగరాల్లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో కూడా తన విశిష్ట సేవలను అందిస్తోందని, సేవా కార్యకలాపాలు కూడా నిర్వహించడం ప్రశంసనీయమని పద్మారావు గౌడ్ పేర్కొనారు. విబ్సన్ ఫార్మ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీ ఎం డీ), బీ ఆర్ ఎస్ సీనియర్ నేత శ్రీ సుంకు రామచందర్ మాట్లాడుతూ లాభాపేక్షతో కాకుండా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బీ ఆర్ ఎస్ నాయకులు, గంగాపుత్ర సంఘం రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మ్ ప్రారంభించిన 11 వ వార్డు ఇంచార్జి ఎం.డీ ఏజాజ్

### 11 వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా... ఏజాజ్



ఇది కద నిజం: పరిగి మున్సిపల్ లోని 11వ వార్డు సాయి రామ్ నగర్ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు నూతన ట్రాన్స్ఫార్మర్ను ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కృషితో ఏర్పాటు చేశామని వార్డు ఇన్చార్జ్ ఎండి అజాజ్ తెలిపారు. వార్డులో విద్యుత్ సమస్యల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా స్పోర్ట్స్ పర్సన్ ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీశైలం, ఇతర కాలనీవాసులతో కలిసి ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజాజ్ మాట్లాడుతూ కాలనీ సమస్యల గురించి ఎమ్మెల్యే టిఆర్ఆర్ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో సీసీ రోడ్ల మరియు డ్రైనేజీ సమస్యల కొరకు నిధులు తీసుకొస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## బీసీల హక్కుల సాధనకై జిల్లా ప్రెస్ క్లబ్‌లో డీఎస్పీ నాయకుల సమావేశం

### జిల్లా ప్రెస్ క్లబ్‌లో డీఎస్పీ నాయకుల డిమాండ్




ఇది కద నిజం: 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసి వాటికి 9వ షెడ్యూల్ ద్వారా రాజ్యాంగ రక్షణ కల్పించాలని డీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిల్లా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమావేశానికి నవాబుపేట డీఎస్పీ నాయకులు ఆంజనేయులు మహారాజ్, కరుణాకర్ మహారాజ్ హాజరై ప్రసంగించారు. బీసీలకు న్యాయం జరగాలంటే రిజర్వేషన్లను కేవలం ప్రకటించడం కాకుండా, చట్టబద్ధంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. త్వరలో నిర్వహించనున్న పాలమూరు సామాజిక న్యాయ సభ బీసీల హక్కుల సాధనకు కీలకమవుతుందని తెలిపారు. ఈ సభ ద్వారా బీసీ వర్గాల ఐక్యతను చాటుతూ, 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బీసీలు రాష్ట్ర జనాభాలో పెద్ద శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం మరియు హక్కులు దక్కడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు 9వ షెడ్యూల్ రక్షణ కల్పించి, భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో డీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బీసీ రిజర్వేషన్ల అమలుకు మద్దతు ప్రకటించారు.

## వైఎస్ఆర్ సీపీ మద్దతుదారులపై దాడులు ఆటవిక పాలనకు నిదర్శనం

### -వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి




ఇది కద నిజం: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలుస్తున్న వారిపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ఘటనలు నియోజకవర్గంలో ఆటవిక రాజ్యాన్ని తలపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. మట్కా, గంజాయి బ్యాచ్‌లు, ముసుగు దొంగలు సిగ్గు విడిచి బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజలపై దాడులకు పాల్పడటం అత్యంత సిగ్గుచేటు చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాపురం మండలం చిట్లూరు గ్రామం చెరువు ముందరపల్లెకు చెందిన రామచంద్రపై కర్కశంగా, నిర్దాక్షిణ్యంగా దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ఈ దాడులకు పాల్పడిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రాంత అభివృద్ధి కోసం, జిల్లా కేంద్రం తరలిపోయిందని బాధతో సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టిన వారిపై హత్యాయత్నాలు చేయడం ఎందుకు? సాధారణ కార్యకర్తలపై దాడులు చేయడం ఏ రకమైన రాజకీయమని ప్రశ్నించారు.నాపైన దాడి చేస్తారో, హత్య చేస్తారో రండి. అంతేగానీ మా కార్యకర్తలపై, ప్రజాసంఘాలపై దాడులు చేయడం పిరికిపంద చర్య. ముసుగులు వేసుకున్నా, తీసేసుకున్నా రావచ్చు. కానీ ఇలాంటి చిల్లర దాడులు ప్రజాస్వామ్యంలో సహించబోవు అని హెచ్చరించారు.ఇలాంటి ఘటనలు పెరుగడానికి పోలీసు వ్యవస్థ గట్టిగా వ్యవహరించకపోవడమే ప్రధాన కారణం అని ఆరోపించారు. చూసీ చూడనట్లు వ్యవహరించే ధోరణి వల్లనే అక్రమాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అధికార పార్టీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రజలు ఎదుర్కొంటున్న మనోవేదనకు తోడుగా నిలవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో తప్పు జరిగినప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, మీడియాను బెదిరిస్తూ దాడులకు పాల్పడిన వారి మనుగడే లేకుండా పోయిందన్నారు. సంబేపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు ప్రతాప్ రెడ్డి సహా పార్టీ అనుచరులను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం అనుచితమని అన్నారు. అక్రమాలు, అన్యాయాలు, బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టకపోతే దానికి పోలీసులే బాధ్యత వహించాల్సిఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

## బసవపురం ప్రాజెక్టుకు నీళ్లు నింపాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



ఇది కద నిజం, యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా బసవపురం ప్రాజెక్టుకు తక్షణమే నీళ్లు నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల విరేశం , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కూడా పాల్గొన్నారు.బసవపురం ప్రాజెక్టుకు నీటి సరఫరా జరిగితే లక్షల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందని వారు ముఖ్యమంత్రికి వివరించారు. దీనివల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా శ్యామలమయంగా మారే దిశగా భారీ ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతుల ఆశలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఇది మరొక కీలకమైన ముందడుగుగా నిలుస్తుందని వారు తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కోరారు.

## ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్




ఇది కద నిజం: భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ లను అదనపు కలెక్టర్ సందర్శించి 2వసాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కార్యాలయంకు విచ్చేసి, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ను పరిశీలించారు, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కొరకు ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు మరియు ఫిర్యాదులు ఉన్న యెడల అట్టి అర్జీలను స్వీకరించుటకు గాను కార్యాలయములో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్ ను సందర్శించి వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ విధముగా వచ్చినటువంటి అభ్యంతరములను ఏరోజుకారోజు విచారణ నిర్వహించి పరిష్కరించగలరని సంబంధిత అధికారులను ఆదేశించడమైనది. రాబోయే ఎన్నికలకు కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అన్నింటిని ముందస్తుగా సమకూర్చుకోగలరని దిశానిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కుక్కునూరు టీడీపీ అధ్యక్ష పీఠంపై 'మాస్ లీడర్'

● ఉత్కంఠకు తెరదించిన టీడీపీ అధిష్టానం ● ప్రస్తుత అధ్యక్షుడు నాగుకే మరో ఛాన్స్

● కాపు నేతకే దక్కిన మండల అధ్యక్ష పదవి

> "ఒక్క అధ్యక్ష పదవి.. ఇద్దరు నాయకుల మధ్య తీవ్ర పోటీ.. మూడు ఐవీఆర్ఎస్ సర్వేలు.. దాదాపు నాలుగు నెలలుగా కొనసాగిన ఉత్కంఠ.. ఈ రేంజ్ రంజుగా సాగింది ఏలూరు జిల్లా కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఎంపిక. దీనికి కారణం ఈ పదవిపై ఎన్నో ఊహాగానాలు.. మరెన్నో ట్విస్టులు కనిపించడమే. ఇంతలా ఉత్కంఠను రేపిన కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి తెరపడింది. 'మాస్ లీడర్'గా పేరొందిన కాపు సామాజికవర్గానికి చెందిన ముళిశెట్టి నాగేశ్వర్రావు అలియాస్ నాగునే పదవి వరించింది."

ఇది కద నిజం,కుక్కునూరు: థ్రిల్లర్ సినిమా రేంజ్‌లో ఊహించని విధంగా ఎన్నో మలుపులు తిరుగుతూ వచ్చిన ఏలూరు జిల్లా కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవిపై సస్పెన్స్ వీడింది. దాదాపు పదేళ్లుగా ఏజెన్సీ ఏరియాలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు కార్యకర్తలు అందరికీ అండగా నిలిచిన ముళిశెట్టి నాగు వైపే అధిష్టానం మొగ్గు చూపించింది. వాస్తవానికి ఈ పదవి కోసం మరికొందరు పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ హైకమాండ్ మాత్రం ఆయనకే జై కొట్టింది.

నిజానికి కుక్కునూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎక్కువ బలం ఉంది. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాస్త వెనుకబడినా కూడా మండలంలో ఆ పార్టీ ఎక్కువ పంచాయితీలను గెలుచుకుంది. అంతగా శ్రమించారు మండల అధ్యక్షుడు ముళిశెట్టి నాగు. ఆయన టీడీపీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారు. అంతేకాదు, వైసీపీ అధికారంలో సైతం కార్యకర్తలకు అండగా నిలిచారు. అందుకే గత ఎన్నికలకు ముందు కుక్కునూరులో పర్యటించిన నారా చంద్రబాబు నాయుడు ఆయనను కార్యకర్తలు, ప్రజలు ముందే అభినందించారు.

తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత కుక్కునూరు మండలంలోని టీడీపీలో వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. మండల అధ్యక్షుడిగా ఉన్న నాగును తొలగించాలని డిమాండ్లు వినిపించాయి. ఈ క్రమంలోనే కమ్మ సామాజికవర్గానికి చెందిన తాళ్లూరి సురేష్‌కు అధ్యక్ష పదవి ఇవ్వాలని మరో వర్గం అధిష్టానాన్ని అభ్యర్థించింది. దీంతో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు సార్లు ఐవీఆర్ఎస్ సర్వేలు నిర్వహించారు. చివరికి ముళిశెట్టి నాగునే కుక్కునూరు మండల అధ్యక్షుడిగా ప్రకటించారు. దీంతో ఆయన అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు.

**కలిసొచ్చిన కుల, మాస్ నేపథ్యం**

ముళిశెట్టి నాగేశ్వర్రావు వైపే అధిష్టానం మొగ్గు చూపడానికి ఐవీఆర్ఎస్ సర్వేనే ప్రధాన కారణం అని తెలిసింది. దీనితోపాటు కాపు కులానికి చెందిన వ్యక్తి కావడం, గ్రామీణ ప్రాంతాల్లో భారీ ఫాలోయింగ్ ఉండడం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం తన మార్కును చూపించుకోవడం, ముఖ్యంగా మాస్ లీడర్ అనే పేరు తెచ్చుకోవడం కూడా ఆయనకు కలిసి వచ్చిందనే టాక్ వినిపిస్తోంది.

**-అందరినీ కలుపుకుని వెళ్తాను: ముళిశెట్టి నాగు**

నా మీద నమ్మకం ఉంచి మరోసారి కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, లోకేష్ గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే, జిల్లా అధ్యక్షులు బడేటి రాధాకృష్ణ గారికి, ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ గారికి, పోలవరం ఇన్‌చార్జ్ బొరగం శ్రీను గారికి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



గారికి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు గారికి కృతజ్ఞతలు. గతంలో మాదిరిగానే ఇకపైన కూడా మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తాను. ముఖ్యంగా ఈ కష్టకాలంలో నాకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నా.

---

## స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణోత్సవం

### గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు వేలాదిగా భక్తుల పాల్గొనడం



ఇది కద నిజం, స్వర్ణగిరి: కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిత్య కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో, దక్షిణాయణం పుష్య మాసం కృష్ణ పక్ష పాడ్యమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, సేవలు ఘనంగా కొనసాగాయి.ఉదయం ప్రాత'కాలంలో అర్చక స్వాములు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారితో పాటు ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరిన గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు.ఉదయం 5.45 గంటలకు నిత్యారాధనలో భాగంగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల మధ్య బంగారు బావి నుండి సువర్ణ బిందె తీర్థాన్ని స్వామివారి సన్నిధికి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ స్వర్ణాభరణాలు, పరిమళభరిత పుష్పమాలలతో అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.తదనంతరం ఉదయం 10.30 గంటలకు స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ పుష్పమాలలతో అలంకరించి శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించిన భక్తులు భక్తి పరవశులయ్యారు.అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో సుమారు 5,000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంకాలంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై అధిరోహింప చేసి ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించి కార్యక్రమాన్ని ముగించారు.

---

## చార్ మహాల్ రజక సంఘం ఎన్నికల్లో డి. నర్సింగ్ రావు నూతన చైర్మన్‌గా ఎన్నిక




ఇది కద నిజం, హైదరాబాద్: హైదరాబాద్ సిటీ కాలేజ్ ఎదురుగా ఉన్న తాటి మైసమ్మ దేవాలయం వద్ద 04-01-2026 ఆదివారం ఉదయం చార్ మహాల్ రజక సంఘం ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం చైర్మన్ ఎం. నర్సింహం హాజరై, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎం. నర్సింహం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో డి. నర్సింగ్ రావును చార్ మహాల్ రజక సంఘం నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ రజక సంఘం కమిటీ సభ్యులు, చార్ మహాల్ రజక సంఘం కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

---

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు



ఇది కద నిజం,యాదాద్రి: ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో ఎనిమిది రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముందుగా స్వర్ణగిరిలోని జల నారాయణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. తదనంతరం స్వర్ణగిరి దివ్యక్షేత్రంలోని ఉప ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా జరుగుతున్న ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

---

## హైదర్గూడాలో ఉచిత మెగా వైద్య శిబిరంపిల్లల దృష్టిలోపం నివారణపై అవగాహన పోస్టర్ విడుదల




ఇది కద నిజం, అత్తాపూర్:అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్గూడా గాంధీభవన్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. డెక్కన్ విజన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సైనికులు సహా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ శిబిరంలో డెక్కన్ విజన్ ఐ కేర్ హాస్పిటల్‌తో పాటు జర్మన్ టెల్ హాస్పిటల్, సుశీలా నేత్రాలయ, మెడికవర్ న్యూ హోప్, ఇయర్ రింగ్ సొల్యూషన్, క్లోవ్ డెంటల్ ఆసుపత్రుల వైద్య సిబ్బంది పాల్గొని కంటి పరీక్షలు, చెవిముక్కుగొంతు పరీక్షలు, దంత వైద్యం తదితర విభాగాల్లో ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలకు, ముఖ్యంగా చిన్నపిల్లలకు దృష్టిలోపం సమస్యల నుంచి విముక్తి కలిగించేందుకు అవగాహన కల్పించేలా వైద్యులు మరియు స్థానిక ప్రముఖులు ప్రత్యేక పోస్టర్లను విడుదల చేశారు. చిన్న వయసులోనే కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా దృష్టిలోపాలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ విజన్ ఐ కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ సుఫియా, మంద్రా కొమురయ్య, నల్లింగ్ రమేష్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సులిగ మహేందర్, మేడం మధుసూదన్, సహదేవ రెడ్డి, ఎస్‌బి హరినాథ్, కమలేకర్ రాజు, ఐలయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగే వెంకటేష్ మాట్లాడుతూ, ఉచిత వైద్య శిబిరాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల దృష్టిలోపం నివారణపై ఇటువంటి అవగాహన కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు దోహదపడతాయని అన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి శిబిరాలు మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించాలని ఆయన కోరారు.

---


## శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు



ఇది కద నిజం,యాదాద్రి: రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి , పి.వి. శ్రీనివాస రావు కుటుంబ సమేతంగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, స్వామివారి కృపాభిక్షగా శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి లడ్డు ప్రసాదం మరియు స్వామివారి ఫోటోను ఆలయ అధికారులు అందజేశారు.

---


## భర్త బీహార్‌లో గన్ శిక్షణ.. భార్యను నడిరోడ్డుపై కాల్చి హత్య"



ఇది కద నిజం: బెంగళూరులోని బసవేశ్వర ప్రాంతంలో గత నెల 24న జరిగిన బ్యాంకు మహిళా ఉద్యోగి హత్య కేసులో పోలీసులు షాకింగ్ విషయాలను వెల్లడించారు.పోలీసుల సమాచారం ప్రకారం, బాధితుడు భువనేశ్వరి (పేరు) భర్త బాలమురుగన్, మొదట ఆమెను చంపడానికి తమిళనాడుకు చెందిన వ్యక్తికి రూ.1.25 లక్షల సుపారీ ఇచ్చాడు. ఆ వ్యక్తి చంపకపోవడంతో, బాలమురుగన్ స్వయంగా తన భార్యను చంపాలని నిర్ణయించుకున్నాడు.తన యోజనను అమలు చేసేందుకు, బాలమురుగన్ బీహార్ వెళ్లి రూ.50 వేలకు తుపాకీ కొనుగోలు చేసి, అక్కడే 15 రోజుల పాటు తుపాకీని ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నాడు. తిరిగి బెంగళూరుకు చేరి, నడిరోడ్డుపై తన భార్యను కాల్చి చంపాడు.పోలీసులు ఇప్పటివరకు పక్కా ఆధారాలతో అతడిని అరెస్టు చేసి కేసు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

---

## శబరిమల యాత్రకు బయలుదేరిన రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్



సికింద్రాబాద్: శబరిమల యాత్రకు సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు గౌడ్ కుమారులు మరియు కుటుంబ సభ్యులు ఆదివారం మోండా మార్కెట్ నివాసం నుంచి బస్సులో బయలుదేరారు. సంప్రదాయబద్ధంగా ఇరుముడులు ధరించిన అనంతరం, యువ నేతలు రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్ యాత్ర ప్రారంభం కాగా, ముందుగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.